## టన్నెల్ సహాయకచర్యల్లో హైడ్రా

సహాయక చర్యల్లో నిమగ్నమై ఉన్న ఎన్డీఆర్ఎఫ్ బృందాలు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 23(నమస్తే తెలంగాణ): నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలోని శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బిసి) సొరంగ మార్గంలో చిక్కుకున్న వారిని కాపాడే ప్రయత్నాలు ముమ్మురంగా సాగుతున్నాయి. హైడ్రా కమిషనర్ రంగనాథ్ శనివారం రాత్రి నుంచే సంఘటనాస్థలంలో ఉండి సహాయకచర్యలను పర్యవేక్షిస్తున్నారు. టన్నెల్‌లో చిక్కుకున్న వారిని కాపాడే ప్రయత్నాలు, అందుకు తీసుకోవలసిన చర్యలపై ఇతర శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో హైడ్రా ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా కొనసాగుతుందని కమిషనర్ రంగనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర అధికారులు ఈ ప్రజావాణిని కొనసాగిస్తారని ఆయన పేర్కొన్నారు.

## మామ తలపై..కొబ్బరికాయతో

జగద్గిరిగుట్ట ఫిబ్రవరి23; వరుసకు అల్లుడయ్యే వ్యక్తి..తన మామపై కొబ్బరికాయతో తల పగలకొట్టాడు. జగద్గిరిగుట్ట పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గాజులరామారంలో ఉండే మాణిక్యాల చంద్రశేఖర్ రెడ్డి తనకు మామ వరుస అయ్యే భూపాల్ రెడ్డి కలిసి వ్యాపారం చేశారు. గత కొంత కాలంగా ఇద్దరి మధ్య విభేదాలు ఏర్పడ్డాయి. ఈ క్రమంలో తనని మోసం చేశావని తన డబ్బులు తనకు ఇచ్చేయాలంటూ ఆదివారం మామ భూపాల్ రెడ్డి తన అల్లుడు చంద్రశేఖర్‌రెడ్డి దుకాణం వద్దకు వెళ్లి ప్రశ్నించాడు. దీంతో కోపంతో చంద్ర శేఖర్ రెడ్డి దుకాణంలో ఉన్న కొబ్బరికాయతో మామపై దాడి చేసాడు. దీంతో భూపాల్ రెడ్డి తలకు గాయమై రక్తం వచ్చింది. బాధితుడు జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. అతన్ని ఆసుపత్రికి తరలించిన పోలీసులు కేసు నమోదు చేశారు.

## నాకు బెదిరింపు కాల్స్: ఎమ్మెల్యే రాజాసింగ్

సిటీబ్యూరో, ఫిబ్రవరి 23(నమస్తే తెలంగాణ): తనను చంపేస్తానంటూ ఆదివారం మధ్యాహ్నం మూడుగంటల నుంచి నాలుగు గంటల మధ్యలో రెండుసార్లు రెండు వేర్వేరు నెంబర్ల నుంచి బెదిరింపు కాల్స్ వచ్చాయని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తెలిపారు. గతంలో విదేశాల నుంచి వచ్చేవని, ఇప్పుడు బెంగాల్ నుంచి వచ్చినట్లుగా తనకు అనుమానం ఉందని ఆయన చెప్పారు. బెదిరింపు కాల్స్‌పై తాను పోలీసులకు ఫిర్యాదు చేయలేదని, గతంలో ఎన్నిసార్లు తనకు బెదిరింపు కాల్స్ వచ్చాయని ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఈసారి కూడా అలాగే చేస్తారని రాజాసింగ్ అన్నారు. తెలంగాణలో ఎమ్మెల్యేలకు రక్షణ లేకుండా పోతున్నదని, ఇటువంటి బెదిరింపు కాల్స్ విషయంలో ప్రభుత్వ స్పందన దారుణంగా ఉందని రాజాసింగ్ పేర్కొన్నారు.

నెక్లెస్ రోడ్‌లో పచ్చని పూలతో రహదారిని ఆకర్షణీయంగా మార్చిన ఓ వృక్షం

# స్క్రీన్‌పై.. లక్షల్లో లాభాలు విత్‌డ్రా చేస్తే డబ్బులు రావు

### పెట్టుబడులు, పార్ట్‌టైం ఉద్యోగాలంటూ సైబర్ నేరగాళ్ల వల..నిలువునా మోసపోతున్న నగరవాసులు

*సిటీబ్యూరో, ఫిబ్రవరి 23 (నమస్తే తెలంగాణ):*

ఒక డెంటల్ టెక్నీషియన్ వాట్సాప్‌కు గుర్తుతెలియని నెంబర్ నుంచి స్టాక్ మార్కెట్‌కు సంబంధించిన ఒక మెసేజ్ వచ్చింది. ఆ తరువాత ఓ ప్రత్యేక వాట్సాప్‌లో అతన్ని చేర్పించారు. స్టాక్స్‌లో పెట్టుబడి పెడితే లాభాలు ఎలా వస్తున్నాయనే విషయంపై ఆ గ్రూపులో చర్చించుకుంటున్నారు. తమకు లాభాలొచ్చాయంటే తమకు లాభాలొచ్చాయంటూ మాట్లాడుకుంటున్నారు. కొత్తగా గ్రూపులో చేరిన డెంటల్ టెక్నీషియన్ కూడా ఇదంతా నిజమేనేమోనని నమ్మాడు. ఆ తరువాత స్పెషల్ గ్రూప్ అంటూ వచ్చిన మరో మెసేజ్‌కికు వెంటనే స్పందించాడు. సైబర్‌నేరగాళ్లు చెప్పినట్లు విన్నాడు. ఓ యాప్‌ను డౌన్‌లోడ్ చేశాడు. వాళ్లు చెప్పినట్టుగా కొంత మొత్తంలో పెట్టుబడి పెట్టాడు. సైబర్ నేరగాళ్లు కూడా ఆరంభంలో లాభాలు చూపెడుతూ అతనికి నమ్మకం కుదిరేవరకు డబ్బును వెనక్కి ఇస్తూ వచ్చారు. దీంతో డెంటల్ టెక్నీషియన్‌కు వారిపై నమ్మకం బలపడింది. దీంతో దఫదఫాలుగా 7 లక్షల వరకు యాప్‌లో పెట్టుబడి పెడుతూ వచ్చాడు. అయితే ఎప్పటికప్పుడు స్క్రీన్‌పై లాభాలు కనిపిస్తున్నాయి. వాటిని విత్ డ్రా చేసుకోవాలంటే 20 శాతం కమిషన్ తమకు చెల్లించాల్సిందేనని షరతులు విధించారు. ఆ తర్వాత ఆ షరతులను పెంచుకుంటూ పోయారు. దాంతో తాను యాప్‌లో పెట్టిన పెట్టుబడికి తగినన్ని లాభాలు స్క్రీన్‌పైన కనబడుతున్నాయే కానీ ఎన్నిసార్లు విత్ డ్రా బటన్ నొక్కినా ఒక్క పైసా అందులో నుంచి విత్‌డ్రా కాలేదు. దీంతో కళ్లు తెరిచిన బాధితుడు రాచకొండ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

సోషల్ మీడియాలోనో, ఆన్ లైన్‌లోనో ఎక్కడో ఒకచోట మెసేజ్ రూపంలో సైబర్ నేరగాళ్లు మొదట బాధితులతో కనెక్ట్ అవుతారు. ఆ తర్వాత ముగ్గులోకి దింపి నిండా ముంచుతారు. నగరానికి చెందిన ఓ బాధితుడితో సంజనా అనే పేరుతో ఓ సైబర్ నేరస్తురాలు చాట్ మొదలు పెట్టింది. మెల్లగా స్నేహం పెంచుకుంది. ఆ తర్వాత కొన్నాళ్లకు ..తాను ట్రేడింగ్ చేస్తున్నానని చెప్పింది. అంతర్జాతీయంగా పేరున్న ఓ కంపెనీ పేరును ప్రస్తావించి ఆ కంపెనీ ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంపై ట్రేడింగ్ చేస్తున్నానని నమ్మించింది. కావాలంటే కంపెనీ వారితో మాట్లాడిస్తానంటూ ఎవరితోనో మాట్లాడించి బాధితుడిని నమ్మించింది. అదే కంపెనీలో లాభాలు పెట్టి చాలామంది బాగుపడ్డారని కొంతమందితో బాధితుడికి ఫోన్ చేయించింది. అతడు నమ్మాక ఓ యాప్ డౌన్‌లోడ్ చేయించి అందులో 4.6 లక్షలు పెట్టుబడి పెట్టించింది. అందులో కూడా యాప్ స్క్రీన్‌పై లాభాలు కనిపిస్తున్నాయి కానీ ఆ లాభాలను వెనక్కి తీసుకుందామంటే మాత్రం నయాపైసా విత్ డ్రా కాలేదు.

'పార్ట్‌టైమ్ ఉద్యోగం చేయండి. ప్రతిరోజూ వేలకు వేలు సంపాదించండి' అనే ఓ ఆన్‌లైన్ ప్రకటన చూసి ఓ బాధితుడు ఆకర్షితుడయ్యాడు. సైబర్‌నేరగాళ్లు చెప్పిందంతా వింటూ చేసుకుంటూ పోయాడు. క్రిప్టో ట్రేడింగ్‌లో మంచి లాభాలొస్తాయని అందులో మెలమెల్లగా పెట్టుబడులు పెట్టిస్తూ వచ్చారు. ఎంత పెట్టుబడి పెడితే అంతకు మించి లాభాలొస్తాయని బాధితుడిని నమ్మించగలిగారు. యాప్‌లో పెట్టిన పెట్టుబడికి స్క్రీన్‌పై లాభాలూ చూపిస్తూ వచ్చారు. 14 లక్షల వరకు పెట్టుబడి పెట్టిన బాధితుడు ఎన్నిసార్లు విత్ డ్రా బటన్ కొట్టినా డబ్బులు అకౌంట్‌లో జమ కావడం లేదు. క్రిప్టో ట్రేడింగ్ పేరుతో యాప్‌ను సృష్టించి పెట్టుబడి పెట్టించి తనను నిట్టనిలువునా ముంచారని తెలుసుకున్న బాధితుడు చివరికి సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.

ఏ కష్టమూ లేకుండా డబ్బులొస్తున్నాయంటే..నెలల వ్యవధిలోనే రెట్టింపుకు మించి లాభాలొస్తున్నాయంటే చాలు వెనకా ముందు చూడకుండా నమ్మేస్తున్నారు. తమతో మాట్లాడుతున్న వారు ఎవరో కూడా తెలియనప్పటికీ..ఆన్ లైన్‌లో కనెక్ట్ అయితే చాలు గుడ్డిగా సరేనంటున్నారు. తక్కువ కాలంలోనే ఎక్కువ లాభాలొస్తున్నాయనే భ్రమలో ఉండిపోయి..అవతలి వ్యక్తి ఏం చెప్పినా సరే అది నిజమేనేమో అనుకొని వేలు, లక్షలు ముక్కూ మొహం తెలియని యాప్‌లలో పెట్టుబడి పెడుతున్నారు. తీరా అదంతా అబద్ధమని తెలుసుకునే సరికి డబ్బులు వారి ఖాతాల నుంచి సైబర్ నేరగాళ్లకు ట్రాన్స్‌ఫర్ అవుతున్నాయి. ఇలా చేతులు కాలాక ఆకులు పట్టుకుంటున్నవారిలో విద్యావంతులే అధికంగా ఉండడం గమనార్హం.

**ఏం చెప్పినా గుడ్డిగా నమ్మేస్తున్నారు**

ఈజీగా డబ్బు వస్తుందంటే అందులో మోసం ఉంటుందనే విషయాన్ని చాలా మంది మర్చిపోతున్నారు. తమకు అంతగా అవగాహన లేని స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌పై సైబర్‌నేరగాళ్లు చెప్పే విషయాలను గుడ్డిగా నమ్మేస్తూ నట్టేట మునుగుతున్నారు. ఇందులో మొదట తక్కువ మొత్తంలో లాభాలు వచ్చాయంటూ నమ్మకం కోసం సైబర్‌నేరగాళ్లు వేసే పథకానికి బాధితులు బోల్తా పడిపోతున్నారు. వందలు, వేలల్లో లాభాలు చూపిస్తూ లక్షలు కొల్లగొడుతున్నారు. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పేరుతో సైబర్‌నేరగాళ్లు చేసే ఘరాన మోసాల బారిన పడకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రకటనలు సైతం ఇస్తుంది. అవగాహనతోనే సైబర్‌నేరాలను అరికట్టగలమంటూ పోలీసులు సైతం అవగాహన కార్యక్రమాలు చేస్తున్నారు. మోసం చేసేందుకు ఒక వ్యక్తిని ఎంచుకున్నప్పుడు సైబర్‌నేరగాళ్లు చాల తెలివిగా మాట్లాడుతూ అవతలివారిని బుట్టలో వేస్తుంటారు. ఒక వ్యక్తిని మోసం చేసే విధంగా తమ మార్కెటింగ్ నైపుణ్యాలను సైబర్‌నేరగాళ్లు ఉపయోగిస్తున్నారు. ఇలా కొందరు తెలిసి, తెలియక మోసపోతుంటే, మరికొందరు ఏమాత్రం అవగాహన లేకుండా తమ వాట్సాప్‌లకు వచ్చే మేసేజ్‌లను చూసి స్పందిస్తున్నారు. ఆ మేసేజ్‌లతో వాట్సాప్, టెలిగ్రామ్ గ్రూప్‌లలో చేరి, ఆ తరువాత సైబర్‌నేరగాళ్లు చర్చించే విషయాలు నిజమని నమ్మి కష్టపడి సంపాదించిన సొమ్మును పెట్టుబడిగా పెడుతూ లక్షలు పోగొట్టుకుంటున్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఇలాంటి ఫిర్యాదులు ప్రతి రోజు ఒకటి రెండు వరకు వస్తున్నాయి.

## కరెంటు తీగలకు రైతు బలి

విద్యుత్ షాక్ తో మృతి చెందిన బుద్ది వెంకటేశ్

శామీర్ పేట్, ఫిబ్రవరి 23 : విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం ఒక నిండు ప్రాణాన్ని బలికొంది. వ్యవసాయ పొలంలో యూరియ మందు చల్లుతుండగా కొడుకుకు విద్యుత్ షాక్ తగిలింది. కుమారుడిని కాపాడే ప్రయత్నంలో తండ్రి మృత్యువాత పడిన సంఘటన శామీర్ పేట్ లో జరిగింది. గ్రామస్తులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు.... మూడుచింతలపల్లి మండలం అనంతారం గ్రామానికి చెందిన బుద్ది వెంకటేశ్( 40) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం పొలంలో యూరియా మందు చల్లేందుకు వెంకటేశ్‌తో పాటు కుమారుడు సృజన్ కూడా తండ్రి వెంట వెళ్లాడు. తండ్రికి స్టీల్ గంపలతో యూరియా అందిస్తున్నాడు. ఈ క్రమంలో అకస్మాత్తుగా పొలంగట్టుపైన వేలాడుతున్న కరెంటు తీగలు కుమారుడు ఎత్తుకున్న యూరియా గంపకు తగిలాయి. కరెంటు షాక్ తగిలి ఒక్కసారిగా అరుస్తూ కేకలు వేస్తున్న సృజన్‌ను కాపాడే ప్రయత్నంలో తండ్రి వెంకటేశ్ విద్యుత్ షాక్ తగిలి విగతజీవిగా మారిపోయాడు. ఈ విషయాన్ని గుర్తించిన స్థానికులు వైద్య సేవల నిమిత్తం అస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో కుమారుడు సృజన్ కు భుజానికి గాయమై ఎముక విరిగింది. కాగా వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలని తాము ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినా ఇప్పటివరకు స్పందించలేదని వారి నిర్లక్ష్యమే నిండు రైతు ప్రాణాన్ని బలితీసుకున్నదని గ్రామస్తులు ఆరోపించారు. గ్రామసభల్లోనూ, ప్రజాపాలన సభల్లోను ఈ సమస్యపై ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకున్న నాథుడే లేడని విమర్శించారు.

## సీసీ కెమెరాలు బిగిస్తుండగా..

కాచిగూడ, ఫిబ్రవరి 23: సీసీ కెమెరాలను అమరుస్తుండగా ప్రమాదవశాత్తు హై టెన్షన్ వైరు తగిలి యువకుడు మృతి చెందిన విషాద సంఘటన కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్ తెలిపిన వివరాల ప్రకారం దోమలగూడ ప్రాంతానికి చెందిన రమేశ్ (19) వృత్తిరీత్యా సీసీ కెమెరాల టెక్నీషియన్. విధుల్లో భాగంగా శనివారం సాయంత్రం కాచిగూడ చప్పల్ బజార్ బిల్డింగ్ లోని మూడో అంతస్తులో సీసీ కెమెరాలను అమరుస్తుండగా ప్రమాదవశాత్తు హై టెన్షన్ వైర్ కు తగిలి యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న కాచిగూడ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా దవఖానకు తరలించారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేశ్ తెలిపారు.

## లారీ ఢీకొని యువకుడి మృతి

ఘట్ కేసర్, ఫిబ్రవరి 23: ద్విచక్ర వాహనాన్ని ఓ లారీ ఢీ కొట్టిన సంఘటనలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఘట్ కేసర్ ఇన్ స్పెక్టర్ పరశురాం తెలిపిన వివరాల ప్రకారం..యాదాద్రి జిల్లా జమిలాపేట్ గ్రామానికి చెందిన మడిపడిగే జస్వంత్(18) అవుషాపూర్ లోని వీబీఐటీ కళాశాల సమీపంలోని అగస్త్య ఫామ్ హౌస్ ఎదురుగా బైకుపై స్వగ్రామానికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో బూడిద లోడు తీసుకెళ్తున్న ఓ లారీ అతివేగంతో ఎదురుగా వచ్చి బైకును ఢీకొట్టింది. దీంతో జశ్వంత్ తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి అంజనేయులు ఇచ్చిన ఫిర్యాదుతో డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## టిప్పర్, కారు ఎదురెదురుగా వచ్చి...

దుండిగల్, ఫిబ్రవరి 23: ఎదురు ఎదురుగా వస్తున్న టిప్పర్, కారు ఢీకొన్న సంఘటనలో కార్ డ్రైవర్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఈ సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ బౌరంపేట స్నేక్ పార్క్ వద్ద ఆదివారం ఉదయం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని దూలపల్లికి చెందిన పున్నాల నాగ వంశీ(22) అనే యువకుడు ఆదివారం ఉదయం కారులో మియాపూర్ వైపు నుంచి గండిమైసమ్మ చౌరస్తా వైపు వస్తుండగా గండి మైసమ్మ చౌరస్తా వైపు నుంచి ప్రగతి నగర్ వైపు వెళ్తున్న టిప్పర్ ఎదురుగా వేగంగా చూసుకు వచ్చి బౌరంపేట లోని బ్రేక్ పార్క్ వద్ద కారు ఢీ కొట్టింది. దీంతో కారు ముందు భాగం నుజ్జు నుజ్జు కావడంతో కారు క్యాబిన్లో ఇరుక్కుని నాగ వంశీ అక్కడికక్కడే దుర్మరణం చెందా డు. అదే సమయంలో కారు వెనకాలే వస్తున్న చక్రవాహనం (బుల్లెట్) అదుపుతప్పి కింద పడడంతో బైక్ నడుపుతున్న బాచుపల్లి కి చెందిన చిత్తూరి వెంకట సురేంద్ర కాలికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ వైద్యశాలకు తరలించారు. క్షతగాత్రుడు వెంకట సురేంద్రను చికిత్స కోసం సూరారంలోని మల్లారెడ్డి వైద్యశాలలో చేర్పించారు. కేసు దర్యాప్తులో ఉంది.

ప్రమాదంలో దెబ్బతిన్న కారు ముందు భాగం

## స్టాఫ్‌నర్సు ఉద్యోగం ఇప్పిస్తానని.. మోసం

వెంగళరావునగర్, ఫిబ్రవరి 23 : స్టాఫ్ నర్సుగా ఉద్యోగం పెట్టిస్తానని ఓ మహిళను మోసం చేసిన ఘటన ఎస్ ఆర్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నర్సు ఉద్యోగ అవకాశాల పేరిట ప్రకటన చూసిన కైతలాపూర్ కు చెందిన ఓ మహిళ 2021 అక్టోబరులో మూసాపేటలోని ఎర్త్ సెక్యూరిటీ కాంట్రాక్ట్ మ్యాన్ పవర్ సర్వీసెస్ అనే ఔట్ సోర్సింగ్ సర్వీసెస్ కార్యాలయాన్ని సంప్రదించింది. ఉద్యోగ అవకాశం కోసం ఏజెన్సీ నిర్వాకుడు మాడుగుల సురేశ్‌ను కలవగా రూ.40 వేలు తీసుకుని కేపీహెచ్‌బీ కాలనీ లోని బస్తీ దవాఖానలో కాంట్రాక్ట్ పద్ధతిన కేవలం ఒక సంవత్సరం పాటు ఉద్యోగ అవకాశాన్ని కల్పించాడు. గడువు తీరిన తరువాత మరో రూ.లక్ష చెల్లిస్తే ఎన్‌హెచ్ఎం స్టాఫ్ నర్సుగా ఉద్యోగం పెట్టిస్తానని చెప్పడంతో అమీర్‌పేట అన్నపూర్ణ బ్లాక్‌లో ఉన్న మరో కార్యాలయం ద్వారా రూ.80 వేలు చెల్లించింది. తన కాంట్రాక్ట్ ఉద్యోగ గడువు తీరడంతో స్టాఫ్ నర్సు ఉద్యోగం కోసం అమీర్‌పేటలోని కార్యాలయానికి వెళ్లింది. అప్పటికే ఆ కార్యాలయం మూసివేశారని తెలుసుకుని నిర్వాహకుడు సురేశ్‌కు ఫోన్ చేసింది. నిందితుడు సాకులు చెపుతూ తప్పించుకుని తిరగసాగాడు. డబ్బు తీసుకుని 3 సంవత్సరాలైనా ఉద్యోగం రాకపోవడంతో మోసపోయానని గ్రహించి బాధితురాలు ఎస్ ఆర్ నగర్ పోలీసులకు శనివారం ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఆదివారం సాయంత్రం మాదాపూర్‌లోని శిల్పారామంలో ప్రేక్షకులను అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

## కుంభమేళాలో గదుల పేరుతో సైబర్ మోసం

బంజారాహిల్స్,ఫిబ్రవరి 23: ప్రయాగ్‌రాజ్‌లో కొనసాగుతున్న మహా కుంభమేళాలో గదులు ఇప్పిస్తామంటూ నమ్మించి సైబర్ నేరగాళ్లు డబ్బులు దండుకున్న ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది, బంజారాహిల్స్ రోడ్ నెం 12లోని ఆనంద్ బంజారా కాలనీలో నివాసం ఉంటున్న వ్యాపారి కుమార్ రామచంద్రన్ అనే వ్యక్తి కుంభమేళాకు వెళ్లాలనుకుని అక్కడ గదులు దొరుకుతాయేమో అని ఈ నెల 7న ఆన్‌లైన్‌లో సెర్చ్ చేయడం ప్రారంభించాడు. 'మహా కుంభ టెంట్ ప్రయాగ్‌రాజ్' అనే పేరుతో ఉన్న ఓ వెబ్‌సైట్‌లోకి లాగిన్ కాగానే ఒక ఫోన్ నెంబర్ కనిపించింది. ఆ నెంబర్‌కు ఫోన్ చేసి మాట్లాడగా ఫిబ్రవరి 9నుంచి 10 దాకా టెంట్ సిటీలో గదులు సిద్దంగా ఉన్నాయని, వెంటనే బుక్ చేసుకోవాలని చెప్పారు. రెండు రూమ్స్ కోసం రూ.30వేలు చెల్లించాలని చెప్పగా వారు సూచించిన అకౌంట్‌కు పంపించాడు. 10 నిమిషాల్లో బుకింగ్‌కు సంబంధించిన కన్ఫర్మేషన్ వస్తుందని చెప్పారు. అయితే గంటలు గడిచినా వారినుంచి ఎలాంటి కాల్ రాకపోవడంతో అనుమానం వచ్చిన కుమార్ రామచంద్రన్ సైబర్ హెల్ప్‌లైన్ 1930కు ఫిర్యాదు చేశారు. సైబర్ సెల్ సూచనల మేరకు ఆదివారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.


**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

**GOLD FINANCE**

★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916 స్పాట్ క్యాష్. NT-330701

**PEST CONTROL**

★KS పెస్ట్ కంట్రోల్ టెర్మిట్:10 సం॥ల గ్యారెంటీ, చెదలు, బొద్దింకలు, నల్లులు, బల్లులు, కిచెన్ జెల్ రీజనబుల్ ధరల్లో. 9494914020, 8074500886. NT-327477

**OLD AGE HOME**

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. NT-329032

**WATER PROOFING**

★శ్రీ సాయి భవానీ వాటర్ ప్రూఫింగ్: సీలింగ్, సైడ్‌వాల్స్, టెర్రస్, సీలింగ్, వాటర్ ట్యాంక్, సంపు, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజైనా 10 సంవత్సరాల వారంటీతో చేయబడును. 9948270898. NT-329018

**PLOT FOR SALE**

★HMDA Open Plots @ Kothur, 3 Km. to Banglore Highway. Farm Plots (3, 6, 9 Gunta) with Luxury Resort, Close to RRR, Near Tupran. Contact: 9908623214. NT-327471

★DTCP/ RERA Approved ప్రీమియం గేటెడ్ కమ్యూనిటీ విల్లా ప్లాట్స్ 15+ ఎమినిటీస్ 40 ఎకర.. లాంచింగ్ ఆఫర్ Rs. 9999 చిన్న కందుకూరు నియర్ యాదాద్రి. కాంటాక్ట్ నెంబర్ 6304274859 NT-326649

**MULTIPLE EARNINGS**

★Learn & Earn Training 4 Girls, Women, Boys, Men @ Your Free Time with Instant Profits in Gold, Currencies (All Countries), Lands (Flats, Villas, Shops, Hotels), Trading (O2C), SMS / Call: 8919835672. NT-327481

**RENTAL**

★Luxurious 2550 Sft. 3BHK Fully Furnished Flat for Rent @ Rd.No. 36, Near Metro Piller 1679, Jubilee Hills, 4 A/Cs, 4 Geysers, 2 Car Parkings. Ph: 9246157358, 9908768148. NT-330582

**WANTED**

★సొంత కారు ఉండి, HMDA & RERA & అపార్ట్‌మెంట్స్ & ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు అనుభవం కలిగిన SMMS / AGMS / DGMS / GMS కావలెను. 7981217883. NT-329207

**WANTED**

★SAGE SCHOOL (CBSE Nursery to XI), Uppal Road, Medipally, Requires Experienced Student Counselors, Librarian, Passionate Teachers for all Classes & Subjects including Pre-Primary, Art, Computer, Financial Literacy, Entrepreneurship. Attractive Salary. Walk-in-interview from 23/02/25 to 25/02/25 from (9 am to 3 pm). Ph: 9010802229, hr@sageschool.edu.in NT-327036

★Rs. 10,000/- PM శాలరీ, వాచ్‌మ్యాన్ Cum సూపర్‌వైజర్ @ ఆమన్‌గల్ ఫంక్షన్ హాల్ కొరకు కావలెను (Hyd నుండి 60 కి.మీ.). ఇంటర్, 50 సం॥లోపు & రూమ్ వసతి. ఫోన్: 9441015605. NT-329061

**WANTED SECURITY GUARDS**

★అజీజ్ నగర్ సమీపాన ప్రముఖ ఇంటర్నేషనల్ స్కూల్‌కి సెక్యూరిటీ గార్డులు కావలెను. Q: 10th, Age: 18-45, జీతం: 14K + Food + వసతి. స్టేషన్ (లేదా) గ్రామ సర్పంచి నుండి క్లియరెన్స్ లెటర్ Must. M.J. మూర్తి, 9849079995, 9848503670. NT-327487

**CHANGE OF NAME**

★I, **Donapati Divya**, D/o. Donapati Venkateswara Reddy of B-48, Vengal Rao Nagar, Hyderabad - 500038, have changed my name to **Divvya R Donabati** here onwards. NT-41473

★I, Pamidipalli Gnanasri Harsha S/o. Pamidipalli Rajasekhar R/o Flat No. 501, Flora Greens, Janardhan Hills, Gachibowli, Hyderabad- 500032 have changed my name to **Harrsha R Pamidippalli.** NT-41475

★I, RACHAKONDA KISHTAIAH S/o R.RAMULU R/o. H.No. 4-37, Gundrampally (Vi), Chityala (M), Nalgonda (Di), T.S-508114, Hence Changed my name as **RACHAKONDA KISTAIAH** for all future use NT-329124

**LOST**

★I, R Bala Swamy S/o. Late R. Narasimha R/o. H.No. 12-10-363/4, Seethaphalmandi, Secunderabad-61, Hyderabad. Lost my Original registered Gift deed document No. 2024/1999 SRO, Marredpally, while travelling to Xerox Centre at Namalagundu X Roads if found please **Cont: 9949493799.** NT-329123

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
Cell: 9848077857
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
అమీర్‌పేట్, సికింద్రాబాద్ : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**లక్ష్మీనగర్ శాఖ- 20801, గోదావరిఖని-505209**

స్వాధీనతా ప్రకటన
{రూల్ 8(1)} (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత **1. శ్రీ మల్లవజ్జల వంశీ విద్యానంద్ తండ్రి శ్రీ ఎం.సదాశివ్, 2. శ్రీమతి దేవరకొండ కరుణ కుమారి భర్త ఎమ్.వంశీ విద్యానంద్,** ఇం.నెం.21-2-108/4, మార్కండేయ కాలనీ, గోదావరిఖని-505209, **ఆస్తి:** ఫ్లాట్ నెం.జి-1002, 10వ అంతస్తు, జి-బ్లాక్, రెయిన్‌బో విస్టాస్ @ రాక్ గార్డెన్, మూసాపేట్, కూకట్‌పల్లి, హైదరాబాద్ మరియు హామీదారు: **శ్రీ తనుగుల నర్సింహ స్వామి తండ్రి విశ్వనాథం,** ఇం.నెం.21-2-108/3, మార్కండేయ కాలనీ, గోదావరిఖని, అకౌంట్ నెం.62402586031 H/L, 37375764397 టాప్‌అప్ వారికి **18-01-2024 తేదీగల డిమాండ్ నోటీసు** జారీ చేసి, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం **18-01-2024** నాటికి **రూ. 84,77,336/- (ఎనభై నాలుగు లక్షల డెబ్బై ఏడు వేల మూడు వందల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే)** మరియు **19-01-2024 నుండి వడ్డీ మరియు ఖర్చులను** తిరిగి చెల్లించవలసిందిగా కోరుతున్నారు.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని **18-02-2025**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు **18-02-2025** నాటికి **రూ. 81,94,664/- (ఎనభై ఒక్క లక్షల తొంబై నాలుగు వేల ఆరు వందల అరవై నాలుగు రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు వ్యయాలు,** ఏవైనా తదుపరిగా చెల్లించిన మొత్తాన్ని తగ్గించుకుని సదరు మొత్తం కొరకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క చార్జ్‌కు లోబడి ఉంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను/హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

**సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లో నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతను కోరడమైనది.**

స్థిరాస్తి వివరణ

రిజిస్ట్రేషన్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.1373/2015, తేది: 06-02-2015 ప్రకారం, **శ్రీ మల్లవజ్జల వంశీ విద్యానంద్ తండ్రి శ్రీ ఎం.సదాశివ్, 2. శ్రీమతి దేవరకొండ కరుణ కుమారి భర్త ఎమ్.వంశీ విద్యానంద్** పేరున కలిగి ఉండి, **మూసాపేట్ గ్రామం,** బాలానగర్ రెవెన్యూ మండలం, GHMC కూకట్‌పల్లి సర్కిల్ పరిధి, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం వద్ద గల, సర్వే నెం.లు 81, 101/1, 101/2, 102, 108 నుండి 112 (81/ఎ, 81/బి, 81/సి, 101/1-ఎ, 101/1-బి, 101/1-సి, 101/2, 102, 108/ఎ, 108/బి, 108/సి, 109/ఎ, 109/బి, 109/సి, 110/బి, 110/బి, 110/సి, 111/ఎ, 111/బి, 111/సి, 112/ఎ, 112/బి మరియు 112/సి) లో 49,765.92 చ.మీటర్లు లేదా 59,457.49 చ.గజాలు విస్తీర్ణపు నికర భూమి, రోడ్ వెడల్పులో 2,995.69 చ.మీటర్లు విస్తీర్ణం భూమి ప్రభావితం అయినది, 52,761.61 చ.మీటర్లు లేదా 63,065.2 చ.గజాలు విస్తీర్ణపు ఆస్తిలో 37.834 చ.గజాలు విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటాతో సహా, **రెయిన్‌బో విస్టాస్ @ రాక్ గార్డెన్**గా పేరొందిన నివాస అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో రెండు కార్‌పార్కింగ్ స్లేస్‌లతో సహా, జి-బ్లాక్ (జెడ్)లో 10వ అంతస్తుపై నివాస ఫ్లాట్ నెం.జి-1002 కలిగిన కామన్ ఏరియాలతో సహా సూపర్ బిల్టప్ ఏరియా 2160 చ.అ. విస్తీర్ణం ఫ్లాట్ యావత్తు, **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: రెయిన్‌బో విస్టాస్, దక్షిణం: విక్రయదారుకు చెందిన ఆస్తి, తూర్పు: విక్రయదారుకు చెందిన ఆస్తి, పడమర: విక్రయదారుకు చెందిన ఆస్తి, **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ, దక్షిణం: ఖాళీ, తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ.

**తేది: 18-02-2025, ప్రదేశం: రామగుండం** | సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా